




www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 103 — రంగారెడ్డి — బుధవారం 9 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ


## బకాయిల కోసం పోరాడితే లాఠీచార్జ్

- ఎన్. రామచంద్రరావు
- గాయపడిన బీజేపీ కార్యకర్తలను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు
- విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



# హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం



- ❍అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన స్పీకర్
- ❍ “అన్నది నా తల్లిని, మీ తల్లిని కాదు” అంటూ వ్యాఖ్య
- ❍మహిళా ఎమ్మెల్యేల ఘటనపై నివేదిక కోరినట్లు వెల్లడి
- ❍నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ

**హైదరాబాద్, సంక్రాంతి న్యూస్, సెప్టెంబర్ 8.**

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం చోటుచేసుకున్న పరిణామాలపై చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ భావోద్వేగానికి గురయ్యారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, తన తల్లిపై చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. “అన్నది నా తల్లిని, మీ తల్లిని కాదు” అంటూ స్పీకర్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశంగా మారాయి. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారంపై హరీశ్‌రావు స్పందిస్తూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డిపై జరిగిన ఘటనలపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజా సేవలపై మరింత దృష్టి పెట్టాలి



- చంద్రబాబు
- ఉత్తమ పద్ధతులను అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయాలి
- ఉచిత ఇసుక విధానంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచన
- భూ రికార్డుల ప్రక్షాళన 2027 మార్చి నాటికి పూర్తి

## గాయపడిన మహిళా పోలీసులను పరామర్శించిన మంత్రి సీతక్క

- అసెంబ్లీ ఘటనలో గాయపడిన మహిళా సిబ్బందితో భేటీ
- ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి
- విధి నిర్వహణలో ధైర్యంగా వ్యవహరించారని అభినందన
- మహిళా పోలీసులకు అండగా ఉంటామని భరోసా





## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకోవాలి

- గవర్నర్‌కు బీజేపీ వినతి
- గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన ఎన్. రామచంద్రరావు
- 40 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన
- రూ.15 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్



## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026 పోస్టర్ ఆవిష్కరణ

- యువత సృజనాత్మకతకు వేదికగా బతుకమ్మ ఛాలెంజ్
- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం
- యువ ఫిలిం మేకర్స్ భారీగా పాల్గొనాలని పిలుపు

## ఫిలిప్పీన్స్‌కు ఎగుమతులు పెంచాలని ప్రయత్నం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్/న్యూఢిల్లీ, , సెప్టెంబర్ 08.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో సమావేశమయ్యారు.

## కేబినెట్ శాఖల మార్పుపై టీపీసీసీ వివరణ

- ❒ తెలంగాణ రాజకీయాల్లో చర్చ
- ❒ మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణపై హైకమాండ్‌కు సూచనలు
- ❒ తుది నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానానిదేనన్న టీపీసీసీ చీఫ్
- ❒ మంత్రి పదవిపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్
- ❒ కేబినెట్ విస్తరణ ఊహాగానాల మధ్య కీలక వ్యాఖ్యలు



# హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం

- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన స్పీకర్
- "అన్నది నా తల్లిని, మీ తల్లిని కాదు" అంటూ వ్యాఖ్య
- మహిళా ఎమ్మెల్యేల ఘటనపై నివేదిక కోరినట్లు వెల్లడి
- నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 8.** తెలంగాణ అసెంబ్లీలో సోమవారం చోటుచేసుకున్న పరిణామాలపై చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ భావోద్వేగానికి గురయ్యారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, తన తల్లిపై చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. "అన్నది నా తల్లిని, మీ తల్లిని కాదు" అంటూ స్పీకర్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశంగా మారాయి. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారంపై హరీశ్‌రావు స్పందిస్తూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై జరిగిన ఘటనలపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనికి సమాధానంగా మాట్లాడిన స్పీకర్ ప్రసాద్ కుమార్, మహిళా సభ్యులంటే సభకు మాత్రమే కాకుండా తనకు కూడా ఎంతో గౌరవమని స్పష్టం చేశారు. తాను మాట్లాడుతున్న సమయంలో అనవసర ఆవేశానికి గురికావద్దని హరీశ్‌రావుకు సూచించారు. పరిస్థితులను అర్థం చేసుకుని వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ భావోద్వేగంతో మాట్లాడుతూ, "మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. మీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు" అని వ్యాఖ్యానించారు. సభలో గౌరవం, మర్యాదలు పాటించాల్సిన అవసరం ఉందని సభ్యులకు గుర్తుచేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిపై తనకు పూర్తి గౌరవం ఉందని స్పీకర్ తెలిపారు. వారికి జరిగిన అసౌకర్యంపై నివేదిక ఇవ్వాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. నివేదిక అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో జరిగిన ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదాల నడుమ స్పీకర్ చేసిన భావోద్వేగ వ్యాఖ్యలు సభలో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహిళా ఎమ్మెల్యేల ఘటనపై నివేదిక అనంతరం తదుపరి చర్యలు ఉండనున్నాయి.

# ప్రజా సేవలపై మరింత దృష్టి పెట్టాలి: చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబర్ 8.** ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులకు పిలుపునిచ్చారు. రెండో రోజు నిర్వహించిన లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల అమలులో విశేష ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు అనుసరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.1,000 కోట్ల ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ విధానాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అడ్డుకోవాలని, ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానం పూర్తిగా అస్తవ్యస్తమైందని చంద్రబాబు విమర్శించారు. నకిలీ బ్రాండ్లను ప్రోత్సహించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టారని ఆరోపించారు. ప్రస్తుతం మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అనేక ప్రభుత్వ సేవలను ప్రజలకు ఆన్‌లైన్‌లో అందిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్, బ్లాక్‌చెయిన్ సాంకేతికత ఆధారంగా భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు సరైన సమాచారం చేరేలా నాయకులు చొరవ చూపాలని కోరారు.నియోజకవర్గాల్లో దీ ర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను స్వచ్ఛందంగా గుర్తించి పరిష్క రించాలని చంద్రబాబు సూచించారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ వారి అవసరాలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే నాయకులకు మంచి పేరు తీసుకువస్తుందని అన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026 పోస్టర్ ఆవిష్కరణ

**హైదాబాద్, సెప్టెంబర్ 8.** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026' పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, మాజీ సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ విశిష్టతను సృజనాత్మకంగా ప్రపంచానికి పరిచ యం చేయడానికి ఈ ఛాలెంజ్ ఒక మంచి అవకాశమని అన్నారు. యువ ఫిలిం మేకర్స్ తమ ఆలోచనలు, ప్రతి భను ప్రదర్శించేందుకు ఇది సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.షార్ట్ ఫిలింలు, పా టలు, వీడియోల రూపంలో యువత తమ సృజనా త్మకతను ప్రదర్శించవచ్చని మంత్రి తెలిపారు. బతుకమ్మ పండుగకు సంబంధించిన సాంస్కృతిక విశిష్టత, తెలం గాణ జానపద సంప్రదాయాలు, కళారూపాలను కొత్త తరానికి చేరవేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సృజనాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూడా ఈ ఛాలెంజ్ ఉపయోగపడుతు ఒదని మంత్రి అభిప్రాయపడ్డారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా తెలంగాణ సంస్కృతిని విస్తృతంగా ప్రచారం చేసే అవకాశం కూడా పొందుతారని పేర్కొన్నారు.విద్యార్థులు, యువ ఫిలిం మేకర్స్, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఫిలిప్పీన్స్‌కు ఎగుమతులు పెంచాలని ప్రయత్నం

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08.**తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో సమావేశమయ్యారు. (ఫిలిప్పీన్స్‌లో ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్ నిర్వహిస్తున్న పదవి, భారతదేశంలో నీటిపారుద ల, వ్యవసాయం మరియు ఆహార శాఖల బాధ్యతలు నిర్వహించే కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాకు సమానం.)తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతోపాటు తెలంగాణ--ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు నేతలు వివరణాత్మకంగా చర్చించారు.భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా అవతరి ంచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సర ఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెల ంగాణకు ఉన్నాయని తెలిపారు.తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలి స్తామని ఆయన తెలిపారు. సంబంధిత ప్రభుత్వ సంస్థలు, గుర్తింపు పొందిన దిగుమతిదారులు, ఎగుమతిదారులు, రైస్ మిల్లర్ల భాగస్వామ్యంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే విధానంపై చర్చించారు.

## కేబినెట్ శాఖల మార్పుపై టీపీసీసీ వివరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 8.** తెలంగాణలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ంాజకీయ వర్గాల్లో ఊహాగానాలు కొనసాగుతున్న వేళ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రులకు కేటాయించిన శాఖలను సమగ్రంగా పునర్‌వ్యవస్థీకరించి కొత్తగా బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి తన సూచనలను తెలియజేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తన అభిప్రాయాన్ని హైకమాండ్‌కు తెలియజేశానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అయితే శాఖల మార్పులు, మంత్రివర్గ పునర్‌వ్యవస్థీకరణ వంటి అంశాలపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకుంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు సాగేందుకు అవసరమైన సూచనలు మాత్రమే చేశానని తెలిపారు.

# బకాయిల కోసం పోరాడితే లాఠీచార్జ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 08.** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల తరఫున నిర్వహించిన ఆందోళనపై ప్రభుత్వం దమనకాండకు పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా లాఠీచార్జ్‌లో గాయపడి చికిత్స పొందుతున్న బీజేపీ కార్యకర్తలను ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడిన రామచంద్రరావు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థులు బకాయిల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు

## ఓయూ నుండి డాక్టరేట్ అందుకోవడం గర్వంగా ఉంది : లతా విశ్వాజెన్

**- ఈ గౌరవ డాక్టరేట్ మా తల్లి తండ్రులు, భర్తకి అంకితం**



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8**: ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్ సందర్భంగా పీహెచ్‌డీ పూర్తి చేసిన స్కాలర్లకు డాక్టరేట్ డిగ్రీలు అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన ఈ రోజు రావడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టరేట్ అందుకున్న స్కాలర్ లత విశ్వాజెన్ తెలిపారు.ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు ఉస్మానియా వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ గౌరవం తన ఒక్కరి విజయం కాదని, తన తల్లిదండ్రుల ఆశీస్సులు, కుటుంబ సభ్యుల సహకారం వల్లే సాధ్యమైందని చెప్పారు. ఈ డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులకు, కుటుంబానికి అంకితం చేస్తున్నట్లు లత తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఓయూ మహిళ సెక్యూరిటీ సిబ్బంది వాణి..

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8..** ఉస్మానియా విశ్వ విద్యాలయం (ఓయూ) స్నాతకోత్సవంలో భద్రతా సిబ్బ ంది చూపిన మాన వీయత అందరి ప్రశంసలు అంద ుకు ంది. అత్యంత ప్రతి ష్ఠాత్మకంగా జరిగి న ఈ కార్యక్రమంలో డిగ్రీ పట్టా పు చ్చుకు నేం దుకు వచ్చిన ఒక దివ్యాంగ స్నాతకురాలికి ఓ యూ మహిళా సెక్యూరిటీ సిబ్బంది వాణి కొండంత ఆ సరాగా నిలి చారు. వైకల్యాన్ని జయించి ప ట్టా అందు కునేందుకు వచ్చిన ఆ విద్యా ర్థిని ప్రాంగణంలోకి సజావుగా చేరుకునేం దు కు వీల్‌చేర్‌ను స్వయంగా ముందుకు తీసుకెళ్తూ, ఎంతో ఆప్యాయంగా సహాయం అందించి తమ బాధ్య తను, మానవత్వాన్ని చాటుకు న్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకో త్సవంలో పట్టా అందుకోవడానికి వచ్చిన దివ్యాంగ విద్యార్థినిని వీల్‌చేర్‌పై సభా ప్రాంగణానికి తీసుకెళ్తున్న ఓయూ మహిళా భద్రతా సిబ్బంది.

## నేలపట్ల చేనేత సొసైటీ మధ్యంతర స్టే, క్రిమినల్ ఆదేశాలను అమలు చేయాలి..

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 08**చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ హ్యాండ్లూమ్ రివర్స్ కోఆపరేటివ్ సొసైటీ కి నిర్వహించిన ఎన్నికల ఫలితాలపై ఆగస్టు 5 వ తేదీన కోపరేటివ్ ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ను అమలుపరచాలని చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు మంగళవారం నోటీసు జారీ చేశారు. ఈ మేరకు నేలపట్ల గ్రామంలోని చేనేత సొసైటీ భవనానికి నోటీసులను ఏడిఓ గోపాల్ అంటించారు. నేలపట్ల చేనేత సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన పిల్లలమరి శ్రీనివాస్ నియామకం చెల్లదని కొంతమంది డైరెక్టర్లు ఇటీవల సొసైటీ ట్రిబ్యు నల్ కోర్టును ఆశ్రయించారు. పిల్లల మరి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం ఉన్నారు. సొసైటీ ఎన్నికల నియమావళి ప్రకారం ఇద్దరు కన్నా ఎక్కువ సంతానం కలిగిన వారు సొసైటీ ఎన్నికల్లో పోటీ చేయరాదు.అన్న నిబంధన మేరకు విచారించి ఆగస్టు 5 2026న పిల్లల మరి శ్రీనివాస్ ఎన్నిక మరియు చైర్మన్ నియామకంపై మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. స్టే ఆర్డర్ తో పాటు హ్యాండ్లూమ్స్,టెక్స్టైల్స్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు సొసైటీ భవనానికి నోటీసు అంటించారు. అదేవిధంగా పిల్లల మర్రి శ్రీనివాస్ కు సోషల్ మీడియా ద్వారా నోటీసు పంపించినట్లు చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఏడిఓ గోపాల్ తెలిపారు. క్రిమినల్ కోర్టు నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సొసైటీ లో మధ్యంతర స్టే ఆర్డర్ ఆదేశాలను న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని సొసైటీ కార్యదర్శి కి సూచించినట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు డైరెక్టర్లు గంజి శ్రీనివాసులు, తడక కోటేశ్వర్ పాల్గొన్నారు..



# బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8...** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్‌ను ఏకగ్రీవంగా నియమించాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ హాజరయ్యారు. గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బంజారా సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 15 కోట్ల మంది ఉన్నారని, తెలంగాణలో ప్రభుత్వం అధికారికంగా 25 లక్షల మంది బంజారాలను గుర్తించిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడ, బంజారా ప్రజలు గంపగుత్తగా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో లంబాడ సామాజిక వర్గానికి తగిన గౌరవం, ప్రాధాన్యత, మంత్రి పదవి కూడా దక్కలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచించి తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోరిక బలరాం నాయక్‌ను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించాలని కోరారు. దేశంలోని బంజారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో మూడో అతిపెద్ద జనాభా కలిగిన కమ్యూనిటీగా ఉన్న ఎస్టీ



వర్గానికి ఇప్పటివరకు టీపీసీసీ అధ్యక్ష పదవి దక్కలేదని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో తెలంగాణలో ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఇచ్చిందని, ఎస్టీ వర్గాలకు మాత్రం అవకాశం రాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడైన సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి కి అత్యంత సన్నిహితుడైన పోరిక బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని లంబాడి సంఘాలన్నీ ముక్తకంఠంతో కోరుతున్నాయని రవీందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ధరావత్ సురేష్ నాయక్, రవి నాయక్, మాలోత్ సురేష్ నాయక్, స్నేహ, స్వప్న రమేష్, ప్రకాష్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకురాలు రుక్మిణి బాయి, టిఆర్పిఎస్ నాయకురాలు సంధ్య బాయి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కొర్రా లక్పతి, చందులాల్ రాథోడ్, భూఖ్య భాస్కర్ నాయక్, తేజావత్ ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, రంగాలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8**కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను, ఎంఎల్సీలను అక్రమంగా అసెంబ్లీ కు రానియ్యకుండా పోలీసు లను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునియ్యగ రాయికల్ పోలీసులు బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మండల, పట్టణ కో అర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, జకిలే టి హరీష్ రావు, మహేష్ గౌడ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు..

## హామీలు నెరవేర్చేదాకా... మా పోరాటం ఆగదు.!

**-మహిళా ఎమ్మెల్యేలను అవమానిస్తారా.?**
**సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి.!**
**-ప్రశ్నిస్తే కేసులా... భయపెట్టిన వెనక్కు తగ్గం.!**
**మరో ఉద్యమానికి సిద్ధమవుతాం.!**
**- బిఆర్ఎస్ యాదాద్రి జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మాట ఇచ్చారు..! గెలిచాక మరిచారు...! ఈ మాట నమ్మిన ప్రజలను మోసం చేశారు. హామీలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు. ప్రజల బాకీ తీరేదాకా మా పోరాటం ఆగదని సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బిఆం ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ చేపట్టిన వారం రోజుల కార్యక్రమాల్లో భాగంగా బి ఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డెకరేషన్లు ప్రకటించి 1000 రోజులు గడుస్తున్నా వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోలేని పరిస్థితిలో లేదని విమర్శిం చారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలను అసెంబ్లీ సాక్షిగా అవమానపరిచి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆరోపించారు, ఒక మహిళ ప్రజాప్రతినిధి పట్ల కనీస గౌరవం లేకుండా అవమాన పరచడం బాధాకరమన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## కేసీఆర్‌కు హాని తలపెట్టే కుట్రను ఖండిస్తున్నాం.. జింకల మల్లేష్



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8** ....బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హాని తలపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ టీఆర్ఎస్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసులు కలిసి కేసీఆర్‌పై కుట్రకు పాల్పడుతున్నారని ఆయన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని మల్లేష్ విమర్శించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారనే భావన ప్రజల్లో నెలకొందని అన్నారు. ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ విషయంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న ఇక్ఫాయ్ యూనివర్సిటీ అధ్యాపకురాలు డా. మౌనికరావు.




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 8:** ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన 85వ స్నాతకోత్సవం కార్యక్రమంలో సికింద్రాబాద్ శాంతినగర్ కు చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గీత దయాకర్ కుమార్తె డా. ముత్యాల మౌనికరావు పీహెచ్ డీ పట్టాను అందుకున్నారు. ఈ మేరకు స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి భారత్ బయోటెక్ చైర్మన్ డా. కృష్ణ ఎల్ల, ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా ఆమెకు పీహెచ్ డీ పట్టాను ప్రధానం చేశారు. కాగా మౌనికరావు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఎంఏ సైకాలజీతో పాటు 2025లో పీహెచ్డి పూర్తి చేశారు. ప్రస్తుతం ఇక్ఫాయ్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్నారు. సాధారణ కుటుంభం నుంచి వచ్చిన తాను ప్రతిష్ఠాత్మకమైన ఓయూ నుంచీ పీహెచ్ఎ డిగ్రీ అవార్డును అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇది జీవితంలో ఎప్పటికీ గుర్తిండిపోయే జ్ఞాపం అన్నారు.

## విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే-- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**
విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో పాటు సమాజానికి ఉపయోగపడే ఆదర్శ పౌరులుగా మలచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు సమాజంలో వస్తున్న మార్పులపై పూర్తి అవగాహన లేకపోవచ్చని. ఆ లోటును ఉపాధ్యాయులు పూర్తి చేయాలని. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా, జీవన, నైపుణ్యాలను అందించాలని సూచించారు. ఉత్తమ విధానాలను పంచుకోవాలని సైన్స్, పార్కులు, సైన్స్ ఫెయిర్లు తదితర వనరులను పరస్పర వినియోగించుకోవాలని సూచించారు విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరత, ఉచ్చరణ, నైపుణ్యాలు పెంపొందించాలని అన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలను ప్రైవేటు పరిశుభ్రత, పోషకాహారం, డ్రగ్స్ ,నివారణ మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత వికాసం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు, విద్యార్థుల ఆసక్తులను గుర్తించి, సరైన కెరియర్ మార్గదర్శకం అందించాలని వారి ప్రవర్తనలో ప్రతికూల మార్పులు లేదా, చెడు అలవాట్లు, పరివర్తనలో ప్రతికూల మార్పులు, వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ సురేష్ గౌడ్

## కెసిఆర్ పై అనుచిత వ్యాకలను ఖండిస్తున్నాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే పై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...




**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని మాదాపూర్ ఎస్ ఎచ్ ఓ కే వీ సుబ్బారావు కు మాదాపూర్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్ డివిజన్‌కు చెందిన ఉద్యమ నాయకులు సహదేవ్, కృష్ణ మాదిగ, లక్ష్మణ్, శ్రీనివాస్, అభినంద్, నరేంద్ర, నీలేష్, అఖిల్, చందూ తదితరులు పోలీసులను కలిసి ఫిర్యాదు అందజేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్ జి ఎఫ్ ఐ క్రీడాకారుల ఎంపిక



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 08 ( వార్త మిర్రర్ )** నారాయణపురంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా ఎంపికలు ఘనంగా నిర్వహణసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈరోజు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండలయు స్థాయి క్రీడా ఎంపికలు ఘనంగా నిర్వహించబడ్డాయిఈ కార్యక్రమంలో నారాయణపురం మండల విద్యాధికారి ఏం ఈ ఓ) గోలి శ్రీనివాస్ గురుకుల రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ గురుకుల గౌరవనీయులు శ్రీనివాస్ రెడ్డి నారాయణపురం మండల (ఎస్ జి ఎఫ్ ఐ)సెక్రటరీ శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్స్ వెంకటలక్ష్మి , శ్రీనివాస్ కళావతి, సునీత, సీనయ్య ,రామకృష్ణ, కట్ట వెంకటేష్ ,జ్యోతి, సాయిరాం ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు అండర్-14, అండర్-17 ( గా ల్స్ )వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపికలు నిర్వహిం చారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు మరియు ఆరోగ్యకరమైన జీవన విధానం అభివృద్ధి చెందుతాయని కార్యక్రమానికి హాజరైన అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నారాయణపురం మండల (ఎస్ జిఎఫ్ ) పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా కమిటీ ఎన్నిక....



**వార్త మిర్రర్ శేరిలింగంపల్లి :** మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమైక్య సమావేశం జరిగింది. ఎంఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా కోర్ కమిటీ చైర్మన్ చౌటపల్లి విజయ, ఎంఎంఎం జాతీయ అధ్యక్షురాలు జెపి లతా మాదిగ, ఎంఎంఎం రాష్ట్ర అధ్యక్షు రాలు రజియా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నూతన మహిళా కమిటీని ఏకగ్రీవంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గా ఎం. వరలక్ష్మి, శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు గా బాబితా, కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు గా కళ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

## రాష్ట్రపతి నిలయం లో లార్డ్స్ విద్యార్థులు



**బాలాపూర్, మన వార్త మిర్రర్** బాలాపూర్ మండలం లోని లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు సికింద్రాబాద్ లోని బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయంలో సందడి చేశారు. రాష్ట్రపతి నిలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ" కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ విద్యార్థులు సందడి చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా లార్డ్స్ విద్యార్థులు ప్రదర్శించిన అవగాహన కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యార్థుల బృందాగానం, దస్తూరి, కథా రచన పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రపతి నిలయంలో స్వచ్ఛభారత్ పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని అలరించిన విద్యార్థులను లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, బెర్లు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సతీష్, లార్డ్స్ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, విద్యార్థులను అభినందించారు.

## కాంగ్రెస్ హామీలకు బీఆర్ఎస్ బాకీ కార్డు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు ,డాక్టర్ ఉప్పల అఖిల్ పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ బాకీ కార్డులు పంపిణీ చేసి, డోర్ స్టిక్కర్లు వేశారు. అనంతరం డీజే, బ్యాండ్, తప్పెట్లతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కల్వకుర్తి పట్టణ ప్రజలకు తపాలా శాఖ శుభవార్త





**కల్వకుర్తి సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-** గతంలో పట్టణ ప్రజలకే పరిమితమైన తపాలా బీమా పాలసీ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల ప్రజలు వినియోగించుకునేలా తపాలా శాఖ శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉన్న గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీని సెప్టెంబర్ నెల నుంచి పట్టణ ప్రజలు కూడా పొందే అవకాశం కల్పించినట్లు వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ ఎం. సంతోష్ నరహరి, ఏఎస్పీ హెచ్‌క్యూ ఎల్. సైదానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాలసీ ద్వారా రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం పొందవచ్చన్నారు. సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు కల్వకుర్తి సబ్ పోస్టాఫీసులో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్, పాన్‌కార్డు, పాస్ ఫోటో ,నామినీ ఆధార్, బ్యాంకు ఖాతా లేదా పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో సబ్ పోస్టుమాస్టర్ ఇస్లావతి మోహన్‌ను సంప్రదించాలని సూచించారు.

## మోకిల నుండి శంకర్ పల్లి వరకు సబర్బన్ బస్సు సర్వీసు పునరుద్ధరించాలి

- స్పందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- సేవా ఫౌండేషన్ కృషికి ప్రజల అభినందన



**వార్త మిర్రర్ శంకర్ పల్లి మున్సిపల్, సెప్టెంబర్ 09**గత 30 సంవత్సరాలుగా మోకిల వరకే పరిమితమైన హైదరాబాద్ సబర్బన్ బస్సు సర్వీసును శంకర్ పల్లి వరకు పొడిగించాలని కోరుతూ శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్) చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పీఏ పగడాల ప్రసాద్ కి వాట్సాప్ ద్వారా లేఖ పంపారు.దీనికి సత్వర స్పందన లభించింది. మంగళవారం నాడు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పీఏ పగడాల ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి లేఖ రాశారు. వీలైనంత త్వరలో మోకిల నుండి శంకర్ పల్లి వరకు సబర్బన్ బస్సును నడిపి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని, అలాగే చేవెళ్ల మార్గంలోని తోల్కట్ట గ్రామానికి కూడా బస్సు సౌకర్యం కల్పించాలని లేఖలో కోరారు.ఈ అంశంపై సేవా ఫౌండేషన్ నరేష్ చేసిన ప్రయత్నాన్ని విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు అభినందిస్తున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన పాత్రికేయులకు నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుద్యోగుల భవిష్యత్‌తో చెలగాటం వద్దు

### - ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండోజు గంగాధర్



**కల్వకుర్తి, సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-** వ్యవసాయ,పశువైద్య, ఉద్యానవన విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసును 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండోజు గంగాధర్ తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రిటైర్మెంట్ వయసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచడం వల్ల నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం జరిగిందని ఆయన అన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల్లో ఆ నిర్ణయం తీవ్ర మనోవేదనకు కారణమైందని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను పునరావృతం చేయకుండా నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని గంగాధర్ కోరారు. ఆరోగ్యం, విద్య, ఉద్యోగాలు వంటి ప్రధాన సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. అనవసరమైన ఉచిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కృష్ణ పాదాల గుట్ట అభివృద్ధికి గ్రానైట్ విరాళం

### - దాత మణిదీప్ కు కృతజ్ఞతలు

**వార్త మిర్రర్ శంకర్ పల్లి మున్సిపల్, సెప్టెంబర్ 9:**సనాతన విశిష్టత గల గుబ్బడి పత్తేపురం శ్రీ క్రిష్ణగిరి పాదాల గుట్ట, శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నారు.ఆలయం చుట్టూ వేయడానికి 800 స్కేర్ ఫీట్ రెడ్ గ్రానైట్ ను మంగళవారం నాడు ఉచితంగా పంపించిన బీజేపీ ఎండోమెంట్ సెల్ ధార్మిక స్టేట్ సభ్యులు శ్రీ మణిదీప్ కి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.చందిప్ప మరకత శివలింగం, గుబ్బడి పత్తేపురం కృష్ణగిరి పాదాల గుట్ట వంటి పురాతన హిందూ దేవాలయాల అభివృద్ధికి బీజేపీ ఎండోమెంట్ సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ చేస్తున్న సేవలకు మెచ్చి తాను ముందుకు వచ్చానని మణిదీప్ పేర్కొన్నారు.తమకు ప్రోత్సాహం అందిస్తున్న బీజేపీ ఎండోమెంట్ సెల్ స్టేట్ కన్వీనర్ వజ్జుల సూర్యప్రకాశ్ రావు కి, కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ కి నరేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# హైదరాబాద్‌లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన



### - ఏఐ వ్యూహం వెల్లడి.

**మాదాపూర్ వార్త మిర్రర్ :** నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్‌లి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్, జూబ్లీ ఎన్‌క్లేవ్‌లోని ఎస్‌వీజీ బిల్డింగ్ లో ఉన్న హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహాన్ని వెల్లడించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత, కస్టమర్ కేంద్రిత సేవలపై దృష్టి పెట్టాలని, ఏఐ, నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో సమగ్రంగా వినియోగించాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి దాదాపు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, భారత్ పీడీఐకి ముఖ్యమైన ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత బృందాలను మరింత విస్తరించి, గ్లోబల్ ఉత్పత్తుల్లో భాగస్వామ్యం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8...** కార్మికుల హక్కుల సాధన కోసం టీజీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నిరంతరం పోరాడుతోం దని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, అధ్యక్షుడు బాబు తెలిపారు. తార్నాక ఆర్టీసీ ఆస్పత్రి లోని వివిధ విభాగాల్లో ఉద్యోగులను కలిసి యూనియన్‌కు మద్దతు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగుల కుటుంబ సభ్యుల కు న్యాయం చేయడం, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ను భర్తీ చేయడం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం పోరాడుతామని అన్నారు. డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు 11 శాతం వేతన సవరణ జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.త్వరలో జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో ఆర్టీసీ డిపార్ట్‌మెంట్లు, డిపోలు, వర్క్‌షాప్‌లు, కార్యాలయాల్లో ప్రచారం నిర్వహిస్తూ తమ యూనియన్‌కు మద్దతు ఇవ్వాలని ఉద్యోగులను కోరుతున్నట్లు వెల్లడించారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులచే ప్రాథమిక సర్వే



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 8** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో మంగళవారం రోజన పొలాస పరిశోధన స్థానం దత్తత గ్రామమైన ఆలూరులో ప్రాథమిక సర్వేను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. రవి,డా. కే. స్వాతి, డా. వై. స్వాతి వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థుల ద్వారా గ్రామములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో విద్యార్థులు గ్రామములో ఇంటి వద్దకు వెళ్లి రైతు వివరాలను తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా గ్రామములో సేకరించిన మట్టి నమూనా పరీక్ష ఫలితాలను వివరించడం జరిగింది. వరికి ప్రత్యామ్నాయంగా ఉల్లి విత్తనాలను గ్రామ రైతులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస నుండి శాస్త్రవేత్తలు డా. పి రవి,డా. కే. స్వాతి, డా. వై. స్వాతి, గ్రామ సర్పంచ్ స్వామి గారు, రైతులు రాంరెడ్డి

# మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్యేపై ఫిర్యాదు

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 8 :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజాప్రతినిధిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు పేర్కొన్నారు.ఈ మేరకు బీఆర్ఎస్ లాలాపేట నాయకుడు సునీల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, నాగులు, వెంకట్ వంజరి, బాలరాం, రమేశ్, లక్ష్మణ్, డెంజిల్ తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

